## నిరుద్యోగులకు ఉచిత డాటా ఇంజినీరింగ్ కోర్సు

హైదరాబాద్, జనవరి 19 (నమస్తే తెలంగాణ) : నిరుద్యోగ యువతకు ఉచిత డాటా ఇంజినీరింగ్ కోర్సు అందించనున్నట్టు 'శ్రీ సత్యసాయి స్కిల్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్' తెలిపింది. ఈ మేరకు సోమవారం ప్రకటన విడుదల చేసింది. శ్రీ సత్యసాయి సేవా సంస్థల ఆధ్వర్యంలో మూడో బ్యాచ్‌కు ఉచితంగా ఈ కోర్సు ప్రారంభిస్తున్నట్టు పేర్కొన్నది. 2022-25లో ఎంఎస్సీ, బీటెక్, ఎంటెక్, ఎంసీఏ కోర్సులు పూర్తి చేసిన వారు 90 రోజుల కోర్సుకు దరఖాస్తు చేసుకునేందుకు అర్హులు. ఏ ప్రాంతం వారు అయినా అవకాశాన్ని వినియోగించుకోవచ్చని వెల్లడించింది. రిజిస్ట్రేషన్ వివరాలకు www.sethu.ai లేదా 90523 72023 నెంబర్‌లో సంప్రదించాలని కోరింది. బేసిక్ అండ్ అడ్వాన్స్‌డ్ పైథాన్, ఎస్‌క్యూఎల్, పవర్ బీఐ, ఏఐ ఫండమెటల్స్‌తోపాటు సాఫ్ట్ స్కిల్స్, కెరీర్ కౌన్సెలింగ్‌లో సమగ్ర శిక్షణ ఇవ్వనున్నట్టు వివరించింది. కోర్సు పూర్తి చేసిన వారికి ప్లేస్‌మెంట్‌లో సహకారం అందిస్తామని తెలిపింది. హైదరాబాద్‌లోని శ్రీ సత్య సాయి స్కిల్ సెంటర్‌లో ఆఫ్‌లైన్ మోడ్‌లో క్లాసులు నిర్వహిస్తామని స్పష్టంచేసింది.

## క్రికెట్ జట్టు ఎంపిక



కూకట్‌పల్లి, న్యూస్‌టుడే: జేఎన్‌టీయూ సౌత్‌జోన్ క్రికెట్ పురుషుల జట్టును సోమవారం ఎంపిక చేశారు. వివిధ కళాశాలల నుంచి వచ్చిన 150 మంది విద్యార్థుల్లో ప్రతిభ ప్రదర్శించిన వారిని తుది జట్టుకు ఎంపిక చేశారు. జట్టు సభ్యులు ఈ నెల 27 నుంచి ఫిబ్రవరి 5 వరకు మైసూర్‌లో జరగనున్న సౌత్‌జోన్ ఇంటర్ యూనివర్సిటీ క్రికెట్ ఛాంపియన్‌షిప్‌లో పాల్గొంటారు. కార్యక్రమంలో వర్సిటీ క్రీడా కార్యదర్శి దిలీప్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## JNTUH maps out academic transformation under new development plan

HYDERABAD: Jawaharlal Nehru Technological University Hyderabad (JNTUH) has initiated the formulation of its Institutional Development Plan (IDP), with the inaugural meeting held on Monday. The session focused on Academic Enabler-C, one of the eight enablers outlined in the University Grants Commission (UGC) guidelines to enhance quality, promote innovation, and ensure holistic student development. The meeting brought together key committee members, including the director of DAP, heads of departments from the Kukatpally campus, principals of UCESTH and UCMH, the director of UGC-MMTTC, university and college librarians, the director of examination, directors of J-HUB and J-TBI, and the placement officer. Discussions centred on strengthening institutional strategies, robust faculty recruitment and development, flexible multidisciplinary curricula, and technology-enabled blended learning. Members emphasised creating progressive learning environment that balances academic excellence with student well-being. The deliberations also highlighted the importance of continuous improvement through practice-oriented research and the adoption of emerging technologies such as Augmented Reality (AR), Virtual Reality (VR), and Artificial Intelligence (AI). The integration of vocational education with employability skills was also prioritised.

## వర్సిటీ అభివృద్ధికి ప్రణాళికలు



ప్రసంగిస్తున్న రిజిస్ట్రార్ వెంకటేశ్వరరావు

కూకట్‌పల్లి, న్యూస్‌టుడే: జేఎన్‌టీయూ అభివృద్ధికి ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు రిజిస్ట్రార్ డాక్టర్ కె. వెంకటేశ్వరరావు అన్నారు. సోమవారం ఎస్ఐటీ సెమినార్ హాల్‌లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. యూజీసీ గైడ్‌లైన్స్‌ను అనుసరిస్తూ అభివృద్ధికి చేయాల్సిన కసరత్తుపై ప్రాథమికంగా చర్చించారు. కళాశాలల్లో విద్యా నాణ్యతను పెంపొందించాలని, ఆవిష్కరణలు, పరిశోధనలు విస్తృతంగా జరిగేలా చర్యలు తీసుకోవాల్సి ఉంటుందన్నారు. ఇది విద్యార్థుల అభివృద్ధికి భవిష్యత్తుకు బంగారు బాటలు వేసేందుకు సహకరిస్తుందన్నారు. నైపుణ్యాభివృద్ధి కీలకంగా మారిన నేపథ్యంలో ఆ దిశగా విద్యార్థులను తీర్చిదిద్దాలన్నారు. ఏఐ, ఏఆర్, వీఆర్ వంటి అభివృద్ధి చెందుతున్న సాంకేతిక పరిజ్ఞానాలను మరింత విస్తృతం చేయాలన్నారు. కాకినాడ జేఎన్‌టీయూ మాజీ వీసీ డాక్టర్ జి. తులసీరాందాస్ మాట్లాడుతూ.. విద్యాపరమైన అభివృద్ధికి తీసుకోవాల్సిన మార్గదర్శకాలను వివరించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ నరసింహారెడ్డి, వర్సిటీ అకడమిక్ అండ్ ప్లానింగ్ డాక్టర్ వి.కామాక్షిప్రసాద్, వివిధ విభాగాల డైరెక్టర్లు, పలు కమిటీల సభ్యులు పాల్గొన్నారు.